ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

ఫిబ్రవరి 2016

₹10



'శ్రీరామకృష్ణ కథామృతం' గ్రంథకర్త - మహేంద్రనాథ్ గుప్త (మ)

# సుబోధ



**శ్రీరామకృష్ణులు :** ద్వేషభావం మంచిది కాదు. శాక్తేయులు, వైష్ణవులు, వేదాంతులు కలహించుకుంటున్నారు. ఇది మంచిది కాదు. పద్మలోచన్ బర్ద్వాన్ ఆస్థాన పండితుడు. ఒక సందర్భాన సభలో శివుడు గొప్పవాడా, బ్రహ్మ గొప్పవాడా అనే వాగ్వాదం తలెత్తింది. 'నాకు తెలియదు, నేను శివుణ్ణీ చూసింది లేదు, బ్రహ్మనూ చూసింది లేదు' అంటూ పద్మలోచన్ చక్కగా జవాబిచ్చాడు.

వ్యాకులత కలిగితే అన్ని మార్గాల ద్వారానూ భగవంతుణ్ణి పొందవచ్చు. కానీ నిష్ఠ కలిగి ఉండాలి. ఈ నిష్ఠాభక్తికి అవ్యభిచారిణీ భక్తి అని కూడా ఒక పేరు ఉంది. ఒక చెట్టు కొమ్మలు లేకుండా తిన్నగా పైకి ఎదగడం లాంటిది నిష్ఠాభక్తి. చెట్టు పలు శాఖలతో ఉండడం లాంటిది వ్యభిచారిణీ భక్తి. గోపికలకు నిష్ఠాభక్తి ఉండేది. మెడలో పసుపు పచ్చని మాలను, తలపై నెమలి పింఛాన్ని ధరించిన గోప బాలుడైన బృందావన కృష్ణుణ్ణి తప్ప, వేరే దేనినీ వారు అపేక్షించరు. మథురలో తలపై కిరీటంతో ఉన్న కృష్ణుణ్ణి చూడగానే గోపికలు మేలి ముసుగుతో తమ ముఖాలను కప్పుకొన్నారు. 'ఇతడెవరు? ఇతడితో మాట్లాడితే మనం మరొకరిని అపేక్షించిన వారమౌతామేమో!' అంటూ తమలో తాము మాట్లాడుకున్నారు.

భర్తకు, భార్య ఒనరించే సేవ కూడా నిష్ఠాభక్తే అవుతుంది. ఆమె తన బావగారికి, మరిదికి భోజనం వడ్డిస్తుంది. చేతులు కడుక్కోవడానికి నీళ్ళు అందిస్తుంది. అయినప్పటికీ భర్త పట్ల ఆమె సంబంధం ప్రత్యేకమైనది కదా! ఇదే విధంగా ఒక వ్యక్తి తన మతధర్మం పట్ల నిష్ఠ కలిగి ఉండవచ్చు. అందుకై తక్కిన మతాలను ద్వేషించవలసిన పనిలేదు. అందుకు మారుగా ఇతర మతస్థులతో కలిసి మెలసి ఉండాలి.

**భక్తుడు:** గురువు అవసరమా?

**శ్రీరామకృష్ణులు:** చాలామందికి గురువు అవసరమే! కానీ గురు వాక్యాలపై విశ్వాసం ఉంచాలి. ఏకలవ్యుడు, ద్రోణుని మట్టిప్రతిమను గురువుగా ఎంచి విలువిద్యలో ప్రవీణుడైనాడు. గురువును సాక్షాత్తూ భగవంతునిగా ఎంచినప్పుడే విజయం చేకూరేది. అందుకే వైష్ణవులు 'గురువు, భగవంతుడు, భక్తుడు – ఈ ముగ్గురినీ ఒకే రీతిలో అర్చించాలి' అని చెబుతారు. ❖

**శ్రీరామకృష్ణ ప్రభ**
రామకృష్ణ మఠం, దోమల్‌గూడ, హైదరాబాదు-500 029
ఫోన్: 040-27667799, సెల్: 8801849494
E-mail : sriramakrishnaprabha@gmail.com
నిర్వాహక సంపాదకులు: స్వామి జ్ఞానదానంద   సంపాదకులు: స్వామి పరిజ్ఞేయానంద

ఆధ్యాత్మిక అమృతవాహిని

శ్రీ రామకృష్ణ ప్రభ

సంపుటం: 73 సంచిక: 2 ఫిబ్రవరి 2016



## ప్రార్థన

**శాంతాం కాంతా మంబుజపాదాం జగదేకాం।**
**సంసారాంభోరాశి నిలీనార్చిత పాదామ్ ॥**
**విశ్వోత్పత్తి స్థిత్యనురూపాం మునిసేవ్యాం।**
**వందే దేవీం నిర్గుణరూపాం శశిభావామ్ ॥**

మనోహరములైన పాదపద్మములు కలదియు; జగదేకవంద్యురాలైన శాంతమూర్తియు; సంసారంలో ఉన్న వారిచే అర్చింపబడినదియు; విశ్వోత్పత్తికీ, స్థితికీ అనురూప వచస్సులను ఇచ్చునదియు; మునులచే సేవించబడే నిర్గుణ సరస్వతీదేవికి నమస్కారం.

*(నిర్గుణ సరస్వత్యష్టకమ్ - బ్రహ్మాండపురాణము)*

# సూక్తి సౌరభం

**నమంతి ఫలినోవృక్షా**
**నమంతి గుణినో జనాః।**
**శుష్క కాష్ఠంచ మూర్ఖశ్చ**
**భిద్యతే న చ నమ్యతే ॥**

"పండ్లతో నిండిన చెట్లు వంగి ఉంటాయి. అలాగే గుణవంతుడు కూడా అణకువతో ఉంటాడు. మూర్ఖుడికి ఎండుకట్టెలాగ విరగడమే తప్ప, వంగడం తెలియదు".

**శాంతమె జనులను జయము నొందించును**
**శాంతముననె గురుని జాడ తెలియు**
**శాంతభావ మహిమ చర్చించ లేమయా**
**విశ్వదాభిరామ వినుర వేమ!**

"ఓ వేమా! శాంతస్వభావులకు అంతటా జయం కలుగుతుంది. శాంతస్వభావం కలవారు సత్పురుషుల జాడ తెలుసుకోగలుగుతారు. శాంతభావ మహిమను చర్చించడం అలవి కాదు."



# శ్రీరామకృష్ణ ప్రభ శాశ్వత నిధి

 

ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పంచి పెట్టేందుకు 'శ్రీరామకృష్ణ ప్రభ' కృషి చేస్తోంది. నిధుల కొరత లేకుండా ఈ జ్ఞానయజ్ఞం నిరంతరాయంగా సాగేందుకు 'శ్రీ రామకృష్ణ ప్రభ శాశ్వతనిధి'కి ధన దానం చేసి ప్రోత్సహించాల్సిందిగా కోరుతున్నాం. దాతల పేర్లు పత్రికలో ప్రచురిస్తాం.

| | | |
|---|---|---|
| **మహారాజ పోషకులు**...... | రూ. | 10,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు. |
| **రాజపోషకులు**............ | రూ. | 5,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు. |
| **పోషకులు**................. | రూ. | 1,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు. |

| | దాత పేరు | ఊరు | రూ. |
|---|---|---|---|
| మహా రాజపోషకులు | శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. శర్మ | పద్మారావు నగర్, సికింద్రాబాద్ | 50,000 |
| రాజపోషకులు | శ్రీ గోపిడి అజయ్ రెడ్డి | వెల్లుల్ల గ్రామం, కరీంనగర్ జిల్లా (తండ్రి కీ॥శే॥ గోపిడి రాజరెడ్డిగారి జ్ఞాపకార్థం) | 5,000 |
| రాజపోషకులు | శ్రీ పరుచూరు సత్యరంగయ్య & శ్రీమతి చంద్రావతి | గుంతకల్, అనంతపురం జిల్లా | 5,000 |
| పోషకులు | శ్రీ అత్తులూరి శ్రీనివాసుల నాయుడు, బి.హెచ్.సి.ఎస్. | ఉత్తరహళ్ళి, బెంగుళూరు | 1,500 |
| పోషకులు | శ్రీ సూర వెంకటయ్య & శ్రీమతి భారతి | భోలక్‌పూర్, సికింద్రాబాద్ | 1,116 |
| పోషకులు | శ్రీ పసుపులేటి మురళీకృష్ణ | భీమవరం, ప.గో.జిల్లా (తల్లి కీ॥శే॥ పసుపులేటి దమయంతిగారి జ్ఞాపకార్థం) | 1,116 |
| పోషకులు | శ్రీ బి. దామోదర్ | విజ్ఞానపురి, విద్యానగర్, హైదరాబాద్ | 1,116 |
| పోషకులు | శ్రీ చెంగల సత్యనారాయణ మూర్తి | ద్వారపూడి , తూర్పు గోదావరి జిల్లా | 1,000 |
| పోషకులు | శ్రీ లాడి శ్రీనివాసరావు | సారవకోట, శ్రీకాకుళం జిల్లా | 1,000 |
| పోషకులు | శ్రీ ఖమ్మంమెట్టు బాలబ్రహ్మచారి | సంస్థాన్ నారాయణపురం, నల్గొండ జిల్లా (చి॥ గౌరీప్రసన్న జ్ఞాపకార్థం) | 1,000 |
| పోషకులు | శ్రీ ధనికొండ వేంకట కృష్ణన్ | గాంధీనగర్, విజయవాడ | 1,000 |

## 'శ్రీరామకృష్ణ ప్రభ' కానుక పథకం

యువతరానికి 'శ్రీరామకృష్ణ ప్రభ'ను మరింత చేరువ చేయాలని సంకల్పించాం. రాష్ట్రంలోని వివిధ పాఠశాలలు/ కళాశాలలు/ గ్రంథాలయాలకు పత్రికను పంపించడానికి మీ సహాయాన్ని కోరుతున్నాం. ఈ కానుక పథకం క్రింద చందా చెల్లించిన దాత పేరున (మీరు సూచించిన లేదా మేము ఎంపిక చేసిన) విద్యాసంస్థకు పత్రికను పంపుతాం. కానుక చందా రూ.1,500/- అంతకన్నా ఎక్కువ ఇచ్చిన దాత పేరు, విద్యాసంస్థ పేరు పత్రికలో ప్రచురిస్తాం.

| దాత పేరు | విద్యాసంస్థ |
|---|---|
| శ్రీ ఆర్. భగవంత్ రెడ్డి, హిమాయత్ నగర్, హైదరాబాద్ (కీ॥శే॥ రాకాసి రామచంద్రారెడ్డిగారి జ్ఞాపకార్థం) | మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ఖానాపూర్, మహబూబ్ నగర్ జిల్లా |
| శ్రీ జి. లక్ష్మణ్ రావు, సంతోష్ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్ | రంగారెడ్డి జిల్లాలోని పది పాఠశాలలకు ఒక సంవత్సరానికి పత్రికను స్పాన్సర్ చేశారు. |
| ఒక భక్తుడు | అనంతపురం జిల్లాలోని 15 పాఠశాలలకు ఒక సంవత్సరానికి పత్రికను స్పాన్సర్ చేశారు. |
| శ్రీ టి. మలహర్ రావు, చిక్కడపల్లి, హైదరాబాద్ | 50 పాఠశాలలకు ఒక సంవత్సరానికి పత్రికను స్పాన్సర్ చేశారు. |

| చందా వివరాలు | | భారతదేశంలో | విదేశాలకు |
|---|---|---|---|
| విడి ప్రతి | : | ₹ 10 | - |
| సంవత్సర చందా | : | ₹ 100 | ₹ 1,500 |
| మూడు సంవత్సరాలకు | : | ₹ 280 | ₹ 4,500 |
| ఐదు సంవత్సరాలకు | : | ₹ 450 | ₹ 7,500 |
| ఇరవై సంవత్సరాలకు | : | ₹ 1,500 | ₹ 22,000 |

**గమనిక:** డిమాండ్ డ్రాఫ్ట్, మనియార్డర్లలో Ramakrishna Math, Hyderabad అని వ్రాయాలి.

**పంపవలసిన చిరునామా:** Sri Ramakrishna Prabha, Ramakrishna Math, Domalguda, Hyderabad - 500 029.

చందాను ఆన్‌లైన్ http://rkmath.org/srkp ద్వారా చెల్లించవచ్చు.


केनरा बैंक
Canara Bank

*With Best compliments from :*

Circle Office, 3-5-879, 'Ruby House', Himayatnagar, Hyderabad-500 029

కెనరాబ్యాంక్ వారు 'శ్రీరామకృష్ణ ప్రభ' మాసపత్రికను 1,000 విద్యాసంస్థలకు ఒక సంవత్సరానికి స్పాన్సర్ చేశారు.

# లోపలి పేజీల్లో...


6 **సంపాదకీయం**
భగవంతునితో ముఖాముఖి

8 **గోరుముద్ద**
అన్నం న నింద్యాత్

9 సర్వవిద్యాస్వరూపిణి సరస్వతి

10 **పలికెడిది భాగవతం**
జయ విజయులు ధర కూలి రపుడు!

12 వెన్నంటి కాపాడే గురుదేవులు / పిలిచినంతనే పలికే దైవం

13 **రామకృష్ణ భక్తి సూత్రాలు**

14 **పరిప్రశ్న**

15 ఎన్నడు విజ్ఞానమిక నాకు?

16 **పరమపదానికి రాజమార్గం**
అస్తేయం విభిన్న పార్శ్వాలు

18 పరిశ్రమిస్తేనే పురోగతి

20 విధికి విధేయులం!

21 **ధీరవాణి**
ఏకాగ్రతాశక్తి

22 మనలో మనం.. మనతో మనం

24 **మీకు తెలుసా?**
మన విలువెంత?

26 విశ్లేషణ నుంచే విజయమార్గం

27 సిరి సుదూరమయ్యే సందర్భాలు

28 మా తెలుగుతల్లికి మల్లెపూదండ

30 అవసరాలు... ఆడంబరాలు

31 **విలువల బాటలో జీవనయానం**

35 **ఒక కథ చెబుతా...**
మన మంచి కోసమే!

36 **భగవద్గీత - సద్గుణ సుధ**
మనోనిర్వహణకు మూలసూత్రం

37 **జీవనోద్యానంలో మానవతా పరిమళాలు**
భగవంతుడిచ్చిన అవకాశం

38 **బొమ్మల కథ**
నటరాజస్వామి ప్రియభక్తుడు


ఈ సంచికలోని రచయిత(త్రు)ల అభిప్రాయాలు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గానీ, హైదరాబాద్ రామకృష్ణ మఠం గానీ వాటికి బాధ్యత వహించజాలరు. – సంపాదకులు

## శ్రీరామకృష్ణ ప్రభ చందాదారులకు విన్నపం

ప్రియ పాఠకులారా!

- 'శ్రీరామకృష్ణ ప్రభ' పత్రిక కవరు మీద చిరునామాకు పైన మీ చందా నంబరు, కుడి వైపున మీ చందా గడువు ముగిసే నెల ఉంటాయి. మీ చందా గడువు పూర్తయ్యే నెలకు ముందుగానే సొమ్మును చెల్లించి చందాను పునరుద్ధరించుకోండి.
- మీ ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిలో తప్పనిసరిగా చందా నంబరు పేర్కొనాల్సిందిగా మనవి.
- మీ చిరునామా మారిన పక్షంలో 7వ తేదీ లోగా మాకు తెలియపరచినట్లయితే, వచ్చే నెల సంచిక నుండి మీ కొత్త చిరునామాకు పంపబడును.
- ప్రతీ నెల 26 లేదా 27వ తేదీల్లో పత్రిక పోస్ట్ అవుతుంది. మీకు పత్రిక 15వ తేదీ లోపుగా చేరనట్లయితే, వెంటనే మాకు తెలియజేయగలరు.

శ్రీరామకృష్ణ ప్రభ ద్వారా అవిచ్ఛిన్నంగా సేవలు అందించాలన్నదే మా ఆకాంక్ష. అందుకు మీ సహకారం కోరుతూ.... – సర్క్యులేషన్ మేనేజర్


KCP CEMENT
CONCRETE CEMENT
Since 1958

With Best Compliments From
CHAIRMAN & MANAGING DIRECTOR
THE KCP LIMITED
KCP కంపెనీ వారు "శ్రీరామకృష్ణ ప్రభ" మాసపత్రికను
1000 గ్రంథాలయాలకు స్పాన్సర్ చేశారు

KCP Sreshtaa CEMENT
THE NEW GENERATION CEMENT

Cement Marketing Division : Plot No. 10, Gayatri Hills, MP & MLA's Colony, Road No. 10 C, Jubilee Hills, HYDERABAD - 500033.
Tel : 040-2325 3503 to 505, Fax : 2325 3500, Cell : +91 99895 97775 / 9866305145, E-mail : ramakrishna.k@kcp.co.in
Registered Office : No. 2, Dr.P.V.Cherian Crescent, Egmore, CHENNAI - 600 008. Tel : 044 66772668, Fax: 044 66772620, CIN L65991TN1941PLC001128

# భగవంతునితో ముఖాముఖి



మానవాళికి శ్రీరాముని చరితామృతాన్ని అందించింది వాల్మీకి మహర్షి; శ్రీకృష్ణుని లీలామృతాన్ని అందించింది వ్యాస మహర్షి. ఆ శ్రీరాముడు, శ్రీకృష్ణుడు కలసి వెలసిన శ్రీరామకృష్ణుల కథామృతాన్ని అందించింది 'మ'గా ప్రసిద్ధి చెందిన మహేంద్రనాథ్ గుప్త (మాస్టర్ మహాశయ్).

హింసామార్గంలో చరించే రత్నాకరుడు శ్రీరామనామ స్మరణతో, శ్రీరామకథా రచనతో వాల్మీకి మహర్షిగా తరించాడు; అశాంతితో మనోవ్యథను అనుభవించిన వ్యాస మహర్షి శ్రీకృష్ణ నామస్మరణతో, భాగవతకథా రచనతో పరమశాంతిని పొందాడు. కుటుంబ సమస్యలు భరించలేక ఆత్మహత్యకు పాల్పడాలనుకున్న మాస్టర్ మహాశయ్ శ్రీరామకృష్ణుల దర్శనంతో, కథామృత రచనతో ఆత్మజ్ఞానిగా రూపొందాడు. మానవాళి తరించడానికి మహత్తర గ్రంథాలను అందించిన ఈ మహాత్ములంతా తమ జీవితంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నవారే! ఎంతో దుఃఖాన్ని అనుభవించినవారే! కరుణార్ద్ర హృదయులైన మన మహర్షులు ప్రాపంచిక జీవితంలో పరితప్తులైన మానవులు ప్రశాంతతను పొందడానికి అమృతకలశాల్లాంటి మహోన్నత గ్రంథాలను అందించారు. భగవత్కథా శ్రవణం, భగవన్నామ స్మరణం, భగవత్ లీలాధ్యానాల ద్వారా ఈ అమృతాన్ని సేవించి తరించమని మార్గనిర్దేశనం చేశారు. సాధారణంగా అమృతాన్ని సేవించిన వారికి మరణం ఉండదంటారు. కానీ ఈ భగవత్కథామృతాన్ని సేవించిన వారికి మరుజన్మ ఉండదు. అదే జన్మరాహిత్య స్థితి, ముక్తి అంటే!

**'కథామృతం' విశిష్టత:** నారదుడి ద్వారా శ్రీరామకథను విన్న వాల్మీకి రామాయణం రచించాడు. నారదుడి సూచనమేరకు వ్యాసుడు భాగవతగాథను రచించాడు. కథామృతాన్ని గ్రంథస్థం చేయడానికి సాక్షాత్తూ ఆ కాళీమాతయే మాస్టర్ మహాశయుణ్ణి ఎంపిక చేసింది. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ శ్రీరామకృష్ణులు మాస్టర్‌తో 'చూడు! భగవద్వచనాలను గ్రంథస్థం చేసి మానవాళికి అందించడానికి నిన్ను పంపిస్తున్నానని జగన్మాత నాతో చెప్పింది' అని అన్నారు.

ప్రపంచ ఆధ్యాత్మిక సాహిత్యంలో వెలువడిన భగవదవతారాల చరిత్ర, బోధన గ్రంథాలను మూడు తరగతులుగా విభజించవచ్చు. 1.ఒకరి వద్ద నుండి విని వ్రాసినవి. 2.ఒకరి వద్ద నుండి విన్న దానిని కొంత కాలం తరువాత వ్రాసినవి. 3.ప్రత్యక్షంగా వింటూ వ్రాసినవి. 'శ్రీరామకృష్ణ కథామృతం' మూడవ కోవకి చెందినది. అందుకే స్వామి వివేకానంద కథామృతం విశిష్టతను శ్లాఘిస్తూ "ప్రపంచంలో ఒక అవతారపురుషుని బోధనలను ప్రత్యక్షంగా వింటూ వ్రాసిన గ్రంథం 'శ్రీరామకృష్ణ కథామృతం' ఒక్కటే!" అని అన్నారు.

కథామృత గ్రంథకర్త అయిన మాస్టర్ మహాశయుడే స్వయంగా ఇలా అన్నారు : "శ్రీరామకృష్ణుల ముఖతః వెలువడిన అమృత వచనాలను స్వయంగా విన్నవి, కళ్ళారా చూసినవి మాత్రమే నా దినచర్య పుస్తకంలో వ్రాసాను. కొన్నిసార్లు గురుదేవుల వచనాలను యథాతథంగా వ్రాయడానికి వెయ్యిసార్లు ఆలోచించేవాడిని. దృశ్యాన్ని వర్ణించడానికి రాత్రంతా ధ్యానించేవాడిని".

ఒక భగవదవతారమూర్తి సంభాషణలను, బోధనలను, తేదీలు, వారాలు, సమయంతో సహా నమోదు చేయబడిన



కథామృతం లాంటి అత్యంత ప్రామాణిక గ్రంథం ప్రపంచ చరిత్రలో మరొకటి లేదంటే అతిశయోక్తి కాదు.

**'కథామృతం' ఆవిర్భావం :** అర్జునుని విషాదం కారణంగా భగవద్గీత ఆవిర్భవించింది; మాస్టర్ మహాశయుని విషాదం కారణంగా కథామృతం ఆవిర్భవించింది.

1882 ఫిబ్రవరి 26 ఆదివారం నాడు 'మ' మనశ్శాంతి కోసం తన మిత్రునితో కలసి గంగాతీరాన ఉద్యానవనానికి వెళ్ళారు. అక్కడకి దగ్గరలో దక్షిణేశ్వరాలయంలో ఒక పరమహంస ఉన్నారని తెలిసి ఆయన్ని దర్శించడానికి వెళ్ళారు. 'మ' శ్రీరామకృష్ణుల గదిలో ప్రవేశించగానే అక్కడ భక్తులతో మాట్లాడుతున్న శ్రీరామకృష్ణులను చూసి నిశ్చేష్టుడయ్యాడు. ఆ సమాగమం సకల తీర్థాల సంగమంగా గోచరించింది. సాక్షాత్తూ ఆ శుకమహర్షి భగవద్గాథను వివరిస్తున్నట్లుగా, చైతన్య మహాప్రభువు భగవన్నామాన్ని కీర్తిస్తున్నట్లుగా అనుభూతి చెందారు. శ్రీరామకృష్ణుల ఈ ప్రథమ దర్శనం 'మ' మనస్సులో చెరగని ముద్ర వేసింది. తెలియని ప్రశాంతత ఏదో ఆయన మనస్సును ఆవరించింది. అదే రోజు 'మ' దినచర్య పుస్తకంలో తన అనుభూతిని ఇలా వ్రాసుకున్నారు: "నేను కుటుంబ సమస్యలకు భయపడి ఆత్మహత్య చేసుకోవాలను కున్నాను. కానీ శ్రీరామకృష్ణుల దర్శనం నా ఆత్మస్వరూపాన్ని తెలుసుకునేలా చేసింది".

1882 ఫిబ్రవరి 26 నుండి 'మ' ఆదివారాలు, మిగతా సెలవు దినాల్లో శ్రీరామకృష్ణులను సందర్శించి గురుదేవుల సంభాషణలను, బోధనలను దినచర్య పుస్తకంలో వ్రాసుకునేవారు. ఆ దినచర్య పుస్తకమే నేడు ప్రపంచ వ్యాప్తంగా సంసారతాపాగ్నిలో దహించుకుపోతున్న మానవుల హృదయాలపై అమృత జల్లులు కురిపించి ప్రశాంతతను ప్రసాదిస్తున్న 'శ్రీరామకృష్ణ కథామృతం'. 'మ' ప్రథమంగా శ్రీరామకృష్ణులను దర్శించిన నాటి నుండే కథామృత రచన ప్రారంభమైంది. కాబట్టి కథామృతం ఆవిర్భావ దినం - 1882 ఫిబ్రవరి 26.

**'కథామృతం' ప్రయోజనం :** 'మ' ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న పాఠశాలలో విద్యార్థులకు కథామృతాన్ని బోధించే వారు. కథామృతం బోధించడం వల్ల విద్యార్థులకు ఒనగూరేదేమిటని చాలామంది ప్రశ్నించారు. అందుకు 'మ' కథామృత ప్రయోజనాన్ని చెబుతూ "విద్యార్థులు గృహస్థ జీవితంలో అడుగుపెట్టినప్పుడు వారు ఎదుర్కొనే విషమ పరిస్థితుల నుండి కథామృతం తల్లిలా సంరక్షిస్తుంది. కథామృతంలోని ఏ ఒక్క బోధననైనా గుర్తుంచుకోగలిగితే సంసారసాగరాన్ని సులభంగా దాటవచ్చు" అని వివరించారు.

ఒకసారి మాతృమూర్తి శ్రీశారదాదేవి వద్దకు ఒక భక్తుడు వచ్చి తనకు మనశ్శాంతి లభించడం లేదని బాధపడ్డాడు. అప్పుడు 'కథామృతం చదువు, నీకు మనశ్శాంతి తప్పక లభిస్తుంది' అని సలహా ఇచ్చారు.

స్వామి వీరేశ్వరానంద మహారాజ్ వద్దకు ఒక వ్యక్తి వచ్చి 'కథామృతం చదవడం వల్ల ప్రయోజనం ఏమిటి?' అని ప్రశ్నించాడు. అందుకు మహారాజ్ "జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యకైనా సమాధానం కథామృతంలో లభిస్తుంది. ఏకాగ్రత కొరవడినా, నిరాశ ఎదురైనా, అశాంతికి లోనైనా, చివరకు మానసిక ఒత్తిడి వలన నిద్రపట్టకపోయినా కథామృతం చదువు" అని బదులిచ్చారు.

**'కథామృతం' సందేశం :** "సంసారంలో ఉంటూనే భగవంతుణ్ణి పొందవచ్చు. అందుకు భగవంతుణ్ణి స్మరిస్తూ మన విధులను నిర్వర్తించాలి" అని బోధిస్తోంది. ఇదే కథామృతం ఇచ్చే ప్రత్యేక సందేశం. కథామృత సందేశాన్ని ముఖ్యంగా మూడు అంశాలుగా విభజించవచ్చు: 1.భగవత్సాక్షాత్కారమే మానవజన్మ పరమార్థం. 2.సంసారంలో జీవించే విధానం. 3. భగవత్సాక్షాత్కారానికి మార్గాలు.

సంసారంలో ఎలా జీవించాలో వివరిస్తూ "ధనవంతుల ఇంట్లో పనిమనిషి ఇంటి పనులన్నీ చేస్తున్నప్పటికీ ఆమె మనస్సు తన ఇంటి మీదనే ఉన్నట్లు; తాబేలు నీళ్ళలో తిరుగుతున్నా, దాని మనస్సు చెరువుగట్టు మీద తాను పెట్టిన గుడ్ల మీదనే ఉన్నట్లు గృహస్థులు సంసార విధులన్నీ నిర్వర్తిస్తూ, మనస్సుని మాత్రం భగవంతునిపై నిలపాలి" అని మార్గనిర్దేశాన్నిస్తుంది. భగవత్సాక్షాత్కారానికి మనస్సు పరిశుద్ధం కావాలనీ, అందుకోసం భగవన్నామస్మరణ, సాధుసాంగత్యం, ఏకాంతవాసం మొదలైన సాధనామార్గాలను సూచిస్తుంది.

**'కథామృతం' పఠనావశ్యకత :** స్వామి శివానంద మహారాజ్ శిష్యులు స్వామి బోధాత్మానందజీ వృద్ధాప్యంలో కూడా ప్రతిరోజూ కథామృతం చదివేవారు. ఒక యువ సన్న్యాసి ఈ వయస్సులో కూడా ప్రతిరోజూ కథామృతం చదవడం అవసరమా? అని ఆయన్ని అడిగాడు. అందుకు స్వామీజీ "నేను కథామృతాన్ని గత యాభై ఏళ్ళుగా ప్రతినిత్యం చదువుతున్నాను. కథామృతాన్ని చదివిన కొద్దీ నా మనోభావాలలో పరిణతి కలుగుతుంది. నిగూఢ భావాలు గోచరమవుతున్నాయి. కానీ నేను అర్థం చేసుకోవలసింది ఇంకా ఉందనిపిస్తుంది" అని అన్నారు.

ఒకసారి శ్రీశారదాదేవి శిష్యులైన ఒక స్వామీజీ వద్దకు ఒక భక్తుడు వెళ్ళి 'భగవద్దర్శనం కోసం సన్న్యాసం స్వీకరించాలను కుంటున్నాను' అని అన్నాడు. అందుకు ఆ స్వామీజీ కథామృత పఠనావశ్యకతను చెబుతూ "భగవద్దర్శనం కోసం సన్న్యాసం స్వీకరించనవసరం లేదు, కథామృతం చదువు అందులో నీకు 'భగవంతుడు' గోచరిస్తాడు" అని అన్నారు.

కథామృతం పఠించడం వల్ల సత్సాంగత్యం లభిస్తుంది; సకల తీర్థాల దర్శన పుణ్యం కలుగుతుంది; శ్రీరామకృష్ణుల దర్శనం లభిస్తుంది. కథామృతం చదువుతున్నప్పుడు మన సందేహాలన్నీ సమసిపోతాయి. అంతేకాక గురుదేవులతో ముఖాముఖి మాట్లాడుతున్నామనే అనుభూతిని పొందుతాం. ❖

తపస్సు యజ్ఞం కంటే గొప్పది. అహింస, సత్యవాక్కు, క్రూరత్వం లేకపోవడం, ఇంద్రియనిగ్రహం, దయ-ఇదే తపస్సంటే. అంతేకానీ శరీరాన్ని శుష్కింపజేయడం తపస్సు కాదు. - మహాభారతం, శాంతిపర్వం

# గోరుముద్ద - స్వామి సుప్రియానంద

భారతదేశం నుంచి ఓ బహుళజాతి పరిశ్రమ(మల్టీనేషనల్ కంపెనీ) పనిమీద అయిదుగురు సభ్యులతో కూడిన ఓ బృందం, జర్మనీ పర్యటనకు వెళ్ళింది. వారి రోజువారీ ఖర్చులన్నీ తామే భరిస్తామని ఆ కంపెనీ స్పష్టం చేసింది. దీంతో బృందంలోని సభ్యులు అక్కడి పర్యాటక ప్రదేశాలన్నీ వీక్షించేందుకు బయలుదేరారు. అందులో భాగంగా ఓ చోట ఓ ఆహారశాల(రెస్టారెంట్)కు వెళ్ళారు. పేరుకు అయిదుగురే అయినా, పట్టికలో ఉన్న వివిధ రకాల పదార్థాలను, అవీ పదిమందికి సరిపడా ఆర్డర్ చేశారు. తీరా అవన్నీ తీసుకు వచ్చాక, అందులో సగం కూడా తినలేకపోయారు. అన్నీ అలా టేబుల్‌పైనే వదిలేసి, హోటల్ సిబ్బందిని త్వరగా బిల్లు తీసుకురండి, కట్టేసి వెళ్ళిపోతామని తొందర పెట్టసాగారు. ఇంతలో ఆశ్చర్యంగా ఆ ఆహారశాల ముందు పోలీసు జీపు ఆగింది. అందులోంచి నలుగురు పోలీసులు దిగి, వీరి టేబుల్ వద్దకు వచ్చారు.




ఈ పర్యాటకుల గుండె గుభేల్ మంది. 'మేమేం తప్పు చేశాం?' అని ప్రశ్నించారు. వెంటనే ఆ పోలీసులు 'మీరు అయిదుగురు మనుష్యులకు సరిపడా ఆహారాన్ని వృథా చేశారు. అందుకు మీరు అపరాధ రుసుము(ఫైన్) చెల్లించాలి' అన్నారు. మన దేశ పర్యాటకులు వెంటనే స్పందిస్తూ 'మా డబ్బులు మా ఇష్టం. మేము వాటికి విలువ కట్టి ఇస్తున్నాం. వాటిని మేం తింటాం! లేదా వదిలేస్తాం! అది మా ఇష్టం' అన్నారు. అప్పుడు ఆ పోలీసులు 'డబ్బులు మీవే కావచ్చు, కానీ ఈ ఆహార వనరులు మీవి కావు. మీ డబ్బును మీరు వృథా చేసుకునే హక్కు మీకు ఉండవచ్చు. కానీ ఈ దేశ వనరులను యథేచ్ఛగా దుర్వినియోగపరచే హక్కు మీకు లేదు. ఎంతో మంది ఆహారం లేకుండా అలమటిస్తూ ఉంటే, అదే ఆహారాన్ని మీరు వృథాగా వదిలివేయడం నేరం' అంటూ అపరాధ రుసుము(ఫైన్) కట్టించుకొని విడిచిపెట్టారు. ఆహారం విషయంలో అన్ని దేశాలూ అనుసరించదగ్గ చక్కని చట్టాన్ని తీసుకువచ్చిన జర్మనీని మనస్సులోనే అభినందించుకుంటూ మనవారు వెనుతిరిగారు.

**ఎందరికో గుణపాఠం....:** 'అన్నం బ్రహ్మేతి వ్యజానాత్ - అన్నం పరబ్రహ్మ స్వరూపం'; 'అన్నం న నిన్ద్యాత్ తద్వ్రతమ్... - అన్నాన్ని వృథా చేయరాదు, అదే వ్రతం' అని తైత్తిరీయోపనిషత్తు తెలుపుతోంది. కానీ మనం వాటిని వల్లె వేయడం వరకే పరిమితం చేస్తూ, ఆచరణలోకి వచ్చేసరికి మాత్రం ఎంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉంటాం. కలియుగంలో మనుష్యులు అన్నగత ప్రాణులు అని భగవాన్ శ్రీరామకృష్ణ పరమహంస చెప్పారు. అలా అన్నగత ప్రాణులమైన మనం, కనీసం ఆ విషయంలో బాధ్యతగా మసలు కోవడం లేదు. ఓ వైపు ఎంతో మంది ఆహారం లేక 'అన్నమో రామచంద్రా!' అని అలమటిస్తూ ఉంటే, నాగరికులం అనుకున్నవారు మాత్రం ఎందరో, యథేచ్ఛగా ఆహారపదార్థాలను వృథా చేస్తున్నారు. తాజా సర్వేల ప్రకారం ప్రపంచంలో మొత్తం ఆహార పదార్థాలలో దాదాపు 1/3వ వంతు మట్టిపాలైపోతుందట! అంటే భోజన పదార్థాల విషయంలో మనం ఎంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నామో అర్థం చేసుకోవచ్చు.

కాబట్టి ముందు ఇంట్లో తల్లితండ్రులు ఆహార పదార్థాలను వృథా చేయకుండా ఉండడమే ఒక వ్రతంగా ఆచరించాలి. ఆ భగవంతుడు సమకూర్చిన ఆహారాన్ని వృథా చేసే హక్కు మనకు లేదని పిల్లలకు కూడా అవగాహన కల్పించాలి. అప్పుడే 'అన్నం న నిన్ద్యాత్' అన్న ఋషి వాక్యాన్ని గౌరవించినవారమవుతాం. ❖

## పండుగలు - పర్వదినాలు

### ఫిబ్రవరి - 2016

| | | |
|---|---|---|
| 04 | గురువారం | : ఏకాదశి |
| 10 | బుధవారం | : స్వామి బ్రహ్మానంద జయంతి |
| 12 | శుక్రవారం | : సరస్వతీ పూజ, స్వామి త్రిగుణాతీతానంద జయంతి |
| 14 | ఆదివారం | : రథసప్తమి |
| 18 | గురువారం | : భీష్మ ఏకాదశి |
| 22 | సోమవారం | : స్వామి అద్భుతానంద జయంతి |

### మార్చి - 2016

| | | |
|---|---|---|
| 05 | శనివారం | : ఏకాదశి |
| 07 | సోమవారం | : మహా శివరాత్రి |
| 10 | గురువారం | : భగవాన్ శ్రీరామకృష్ణుల జయంతి (తిథి ప్రకారం) |
| 19 | శనివారం | : ఏకాదశి |
| 23 | బుధవారం | : శ్రీ చైతన్య మహాప్రభు జయంతి |
| 27 | ఆదివారం | : స్వామి యోగానంద జయంతి |

# సర్వవిద్యాస్వరూపిణి సరస్వతి

– డాక్టర్ అపర్ణా శ్రీనివాస్



మాఘశుద్ధ పంచమినాడు పరమమైన చైతన్యాన్ని సరస్వతీదేవిగా ఆరాధించే సత్సంప్రదాయం మనకు ఋషిసంస్కృతి ద్వారా అందజేయబడింది. సర్వజగత్తుకి కారణమైన ఆ పరమేశ్వర చైతన్యాన్ని వారు సర్వవిద్యా స్వరూపిణిగా దర్శించారు, వారి దర్శనమే మనకు విజ్ఞానం. ఈ పంచమినే శ్రీ పంచమిగా, వసంత పంచమిగా వ్యవహరిస్తారు. లౌకికమైన సర్వవిద్యలను అపరావిద్యలనీ, మోక్షకారకమైన బ్రహ్మవిద్యను పరావిద్య అనీ అంటారు. ఈ రెండింటి స్వరూపమే సరస్వతీమాత.

బ్రహ్మస్వరూపా పరమాజ్యోతిరూపా సనాతనీ
సర్వవిద్యాధిదేవి యా తస్యై వాణ్యై నమోనమః ॥
యయావినా జగత్సర్వం శశ్వజ్జీవన్మృతం సదా
జ్ఞానాధిదేవీ యా తస్మై సరస్వత్యై నమోనమః ॥

బ్రహ్మ స్వరూపమూ, సనాతనురాలైన జ్యోతిరూపధారి, సర్వవిద్యలకు అధిదేవత అయిన సరస్వతీదేవికి నమస్కారం. ఆమె లేనిచో ప్రపంచమంతా జీవన్మృతమే అనగా ఉన్నా లేనట్టిదే. అటువంటి జ్ఞానాధిదేవత అయిన సరస్వతికి నమస్కారం అని మన పురాణాలు సరస్వతీదేవి మహిమను వర్ణించాయి.

నాదబ్రహ్మం నుండి నామరూపాత్మక సృష్టి జరుగగా, చతుర్ముఖుని సంకల్పశక్తిగా సరస్వతీదేవి సహాయపడిందని, ఆ శక్తియే వాణి, శారద, భారతి ఇత్యాది నామాలతో పిలవబడుతోందని మనకు పురాణాల ద్వారా తెలుస్తోంది. నాశనం లేనటువంటి దానిని అక్షరమని అంటారు; అటువంటి అక్షరానికి అధిదేవతగా, పలుకుల తల్లిగా పూజించబడే ఈ దివ్యజననిని మూడు విధాలుగా (నామరూపాత్మకంగా, శబ్దరూపమైన వాక్కుగా, పరమజ్ఞాన స్వరూపంగా) అర్థం చేసుకునే ప్రయత్నం చేద్దాం.

సరస్వతీదేవి అనే భావన మదిలో రాగానే, శ్వేతవస్త్రధారిణియై రెండు చేతులతో వీణను, ఒక చేతిలో పుస్తకాన్ని, మరొక చేతిలో అక్షమాలను ధరించి, మందహాసవదనాన్ని కలిగి ఉన్న శుద్ధసత్త్వ స్వరూపం మనకు గోచరమవుతుంది. ఆ తల్లిని శ్వేతమూర్తిగా అభివర్ణిస్తారు. శ్వేతవర్ణమనగా ప్రత్యేక వర్ణం కాదనీ, సర్వవర్ణాలనూ (VIBGYOR) సమష్టిగా కలిగి ఉంటుందని మనందరికీ తెలిసిన విషయమే! అదే విధంగా, ఆ శ్వేతవస్త్రధారిణి సర్వవిద్యా సమష్టిమూర్తిగా భాసిస్తుంది. ఆమెకు గల నాలుగు చేతులు నలుదిశలయందు వ్యాపించి ఉన్న ఆ దేవి యొక్క సర్వవ్యాపకత్వాన్ని తెలియజేస్తాయి. ఆమె హస్తంలోని మాణిక్యవీణ ప్రణవనాదాన్ని జాగృతం చేస్తూ, నాదబ్రహ్మజ్ఞానాన్ని అందిస్తుంది. పుస్తకం అపరావిద్యను, అక్షమాల పరావిద్యను సూచిస్తాయి. హంసవాహినిగా,మయూరవాహినిగా ఆ దేవి ప్రఖ్యాతి గాంచింది. పింఛంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ, అందరినీ ఆకట్టుకునే నెమలి లౌకికత్వాన్ని సూచిస్తుంది. అవిద్య కూడా ఇటువంటిదే, దాని నుండి దృష్టిని మరల్చగలిగి జ్ఞానస్వరూపంవైపు చూపు నిలపగలిగినప్పుడే ఆ తల్లి కరుణ ప్రసరితమవుతుంది.

హంస అంటే శ్వాసశక్తి; హంసపై సరస్వతి చరిస్తోంది అనగా శ్వాసను అనుసరించి ఉన్న శక్తి అనే అర్థం వస్తుంది; మనలోని చలనం ఈ జీవహంస స్వరూపంగా నిత్యమూ జరుగుతోంది. అంతేకాక, హంసకు పాలను నీటిని వేరుచేసి, నీటిని వదలి కేవలం పాలను స్వీకరించేశక్తి ఉంది. అదే విధంగా ప్రపంచమందలి సత్–అసత్‌లను వేరుచేసి, అసత్తుని వదలివేసి సద్వస్తువుని అన్వేషించగల జ్ఞానశక్తి ఆ హంసవాహినిని ఉపాసించడం ద్వారా లభ్యం కాగలదని తెలుస్తోంది.

సరస్వతీదేవి వాక్ప్రధానరూపంగా, వాగ్దేవిగా, వాణిగా ఉపాసించబడుతోంది. ఈ భావనను సమర్థిస్తూ శ్రీశంకరులు, చైతన్యరూపిణి అయిన అమ్మను శారదారూపంగా ధ్యానించడం వలన చక్కటి వాక్‌శక్తి లభిస్తుందని తెలుపుతూ సౌందర్యలహరిలో ఇలా అంటారు:

శరజ్జ్యోత్స్నా శుద్ధాం శశియుత జటాజూట మకుటాం
వరత్రాసత్రాణ స్ఫటిక ఘటికా పుస్తక కరామ్ ।
సకృన్నత్వా నత్వా కథమివ సతాం సన్నిదధతే
మధుక్షీర ద్రాక్షా మధురిమ ధురీణాః ఫణితయః ॥

'శరత్కాలపు వెన్నెలవలె తెల్లని కాంతులతో, చంద్రుని అలంకరించుకున్న జటాజూటంతో, వరదముద్ర,

(మిగతా 19వ పేజీలో...)

మాయతో ప్రవర్తించేవారిని మాయతోనే ఎదుర్కోవాలి. మంచి పద్ధతిలో ప్రవర్తించే వారితో అలాంటి మంచి పద్ధతితోనే ప్రవర్తించాలి. ఇదే ధర్మం. - మహాభారతం, శాంతిపర్వం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Ramakrishna+Prabha+February+2016**

* * *